క్లుప్తంగా

యల్లాయపాళెం ఆడపడుచుగా వచ్చా..

- మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియ



ఇంటింటి ప్రచారంలో కాటంరెడ్డి శివప్రియ, చలపతిరావు

కొడవలూరు: 'యల్లాయపాళెం ఆడపడుచుగా మీ ముందుకు వచ్చా, వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్న వేణుంబాక విజయసాయిరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆశీర్వదించండి' అని అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియ కోరారు. మండలంలోని యల్లాయపాళెంలో ఆమె ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినగడ్డపై గ్రామస్తులు చూపుతున్న ప్రేమానురాగాలు మరచిపోలేని వన్నారు. గతంలో నా భర్త విష్ణువర్ధన్‌రెడ్డి అల్లూరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు యల్లాయపాళెం అల్లూరు నియోజకవర్గంలోనే ఉండేదని గుర్తుచేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రసన్నకు స్వయాన మేనకోడలు కావడంతో గ్రామంతో తనకెంతో అనుబంధం ఉందన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, విజయ డెయిరీ డైరెక్టర్ ఇసనాక సునీల్‌రెడ్డి, ఎంపీటీసీ కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ జడ్డా అమరావతి, నాయకులు తాటిపర్తి భాస్కర్, దేవిరెడ్డి సాయిరెడ్డి, తమ్మిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మహబూబ్ బాషా, ఎరగాల పెంచలయ్య, జడ్డా సాయి, జనార్దన్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం



చౌకచర్లలో ప్రచారం చేస్తున్న వేణుంబాక సునందారెడ్డి

విడవలూరు : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సతీమణి సునందారెడ్డి తెలిపారు. మండలంలోని చౌకచర్ల గ్రామంలో కుమార్తె నేహారెడ్డి, సోదరి హరిప్రియారెడ్డితో కలిసి సునందరెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గౌరి, సర్పంచ్ వినోద్‌కుమార్, పార్టీ నేతలు మురళీరెడ్డి, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో మంత్రి కాకాణి ప్రచారం నేడు

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని కోడూరు పంచాయతీలో సోమవారం ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి కోడూరు బిట్–1లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి కోడూరు బిట్–2లో కాకాణి ప్రచారం చేస్తారని, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పనులు చేపట్టక ముందు కనుపూరు కాలువ(ఫైల్)



పూడికతీత పనులు చేపట్టిన తర్వాత కనుపూరు కాలువ(ఫైల్)



నీరు- చెట్టు.. సోమిరెడ్డి కనికట్టు

- పూడికతీత పనుల్లో చేతివాటానికి యత్నం
- స్ట్రక్చర్స్ పనుల్లో గోల్‌మాల్
- ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉద్యమించిన కాకాణి

కనుపూరు కాలువ పనుల్లో కాసుల వేట



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పూర్తిచేసిన సూపర్ పాసేజ్ నిర్మాణం

పొదలకూరు : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీరు–చెట్టు పేరుతో కనుపూరు కాలువ పూడిక తొలగింపు పనుల్లో సోమిరెడ్డి కాసుల వేట సాగించారు. అప్పట్లో జలవనరుల శాఖ అధికారులపై రైతులు తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. సోమిరెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా సహకారం అందించి మరీ నిధులు దుర్వినియోగం చేసే యత్నం చేశారని పెద్ద ఎత్తున దుమారం రేగింది. అంతేకాకుండా సకాలంలో కాలువల మరమ్మతులు చేపట్టకుండా పంటలు ఎండబెట్టినట్లు రైతులు ధ్వజమెత్తారు. కనుపూరు కాలువ పనుల్లో అవినీతి రాజ్యమేలినట్లు అప్పట్లో సర్వత్రా విమర్శలు వినిపించాయి. అయితే సోమిరెడ్డి ఇటీవల కాలువను పరిశీలించిన సందర్భంగా, పక్కనే ఉన్న విరువూరు గ్రామ పర్యటనలో కాలువ పనులపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గోల్‌మాల్ జరిగినట్లు తీవ్రస్థాయిలో మాట్లాడారు. అయితే టీడీపీ హయాంలో 2018లో కాలువ పూడికతీత, స్ట్రక్చర్స్ మరమ్మతు పనుల్లో గోల్‌మాల్ జరినట్లు రైతులే వెళ్లి నిగ్గుతేల్చారు. జలవనరులశాఖ అధికారులు పొంతన లేని వివరణలు ఇస్తూ సాక్షాత్తు జెడ్పీ సమావేశంలోనే అప్పట్లో అడ్డంగా దొరికిపోవడంపై రైతులు తప్పుపట్టారు. రైతుల పక్షాన అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉద్యమించారు. ముందుగా కాలువ పనులు జరిగాయని, తరువాత జరగలేదని తత్తరపాటుకు గురికావడం వెనుక అప్పటి అధికార పార్టీ నాయకుల ఒత్తిడి ఉన్నట్లు ఆరోపించారు. అంతేకాక దొంగ బిల్లులు చేసుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఇందుకు స్వయాన సోమిరెడ్డి ఒత్తిడి ఉన్నట్లు పేర్కొన్నారు.

నామమాత్రపు పనులు

కనుపూరు కాలువ పనులకు సంబంధించి నిధుల కేటాయింపు గోప్యంగానే ఉంచారు. ముందుగా పూడికతీత పనులు జరిగాయని అధికారులు బుకాయించారు. దీంతో కాలువను పరిశీలించిన రైతులకు కడుపుమండింది. దీనిపై ఎమ్మెల్యే కాకాణి పెద్ద ఎత్తున ధ్వజమెత్తడంతో అధికారులు తిరిగి పనులను ప్రారంభించారు. ముందుగా 0 కి.మీ నుంచి 11 కి.మీ వరకు పూడికతీత పనులు నిర్వహించారు. ఇందుకు మనుషులను మాత్రమే వినియోగించాలి. ఈ పనులు 10 బిట్లుగా కి.మీకు రూ.5 లక్షల వంతున అంచనాలు రూపొందించారు. తొలగించిన మట్టిని కాలువ ఇరువైపులా బ్యాంకింగ్ చేసి కన్సాలిడేట్ చేయాల్సి ఉంటుంది. అయితే పనులను ఆలస్యంగా చేపట్టడంపై దొంగబిల్లులు చెల్లించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని రైతులు అప్పట్లో పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు. ఇదే తరహాలో స్ట్రక్చర్ల పనుల్లో కూడా నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. పాత వాటికి రంగులు వేసి బిల్లులు చెల్లించారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా స్ట్రక్చర్ల నిర్మాణంలోనే నిధులు గోల్‌మాల్ జరిగి, కాలువ ప్రారంభంలో సూపర్‌పాసేజ్‌లు బాగా దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదు.

మరబోట్లకు రూ.25 లక్షలు

సోమిరెడ్డి కాలువ వెంబడి ఉన్న తూటాకు, నాచు తన సొంతనిధులతో తొలగిస్తున్నట్లు పత్రికాముఖంగా అప్పట్లో వెల్లడించారు. అయితే నీరు–చెట్టు నిధుల నుంచే మరబోట్ల ద్వారా తూటాకు తొలగించిన పనులకు అధికారులు రూ.25 లక్షల బిల్లులు చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పనులకు సంబంధించి రెండు విధాలుగా ప్రకటనలు రావడంపై రైతులు అయోమయానికి గురయ్యారు. ఈ వ్యవహారం వల్ల అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అభాసుపాలైంది.

ప్రజాధనం దుర్వినియోగం కానివ్వకుండా

కాలువ మరమ్మతులకు మంజూరు చేసిన ప్రజాధనం ఒక్కపైసా కూడా దుర్వినియోగం కానివ్వకుండా అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యే, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రైతుల పక్షాన నిలబడ్డారు. జెడ్పీ సమావేశంలో జలవనరులశాఖ అధికారులను నిలదీశారు. కాలువ పూడికతీత, స్ట్రక్చర్ల పనులను తాను స్వయంగా పరిశీలిస్తే ఎక్కడా పనులు జరగలేదని, అధికారులను నిలదీయబట్టే తిరిగి పనులను ప్రారంభించి కాంట్రాక్టర్‌తో వద్ద చేయించారు. రూ.కోట్లాది నిధుల స్వాహా యత్నానికి గండిపడింది. దీనికి స్వయంగా సోమిరెడ్డే సూత్రధారిగా రైతులు విమర్శలకు దిగారు.

వైఎస్సార్‌సీపీలో రూ.1.06 కోట్లతో పనులు

కనుపూరు కాలువ ద్వారా విరువూరు రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని జలవనరులశాఖ అధికారుల ద్వారా సూపర్‌పాసేజ్ పనులకు అంచనాలు వేయించి నిధులను మంజూరు చేసి 2022 డిసెంబరులో పూర్తి చేశారు. అధికారులు సైతం ప్రత్యేకశ్రద్ధతో కష్టతరమైన పాసేజ్ పనులను రూ.1.06 కోట్లతో పూర్తి చేసి మంత్రి కాకాణి చేతుల మీదుగా ప్రారంభించారు. సాధారంగా ఇలాంటి కాంక్రీట్ పనులకు కాలువ నీటిని నిలిపి మిగిలిన ఆయకట్టు రైతులను ఒప్పించి చేపట్టాలంటే ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం పడుతుంది. అయితే మంత్రి చొరవ వల్ల రబీలో విరువూరు రైతులకు సాగునీటిని అందివ్వాలనే లక్ష్యంతో రబీసీజన్‌లో దెబ్బతిన్న పాసేజ్‌ను రబీ సీజన్‌కు ఇబ్బంది లేకుండా శరవేగంగా చేపట్టి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు.

నీరు-చెట్టు కింద డివిజన్‌కు రూ.20 కోట్లు

2018 మార్చిలో నీరు–చెట్టు కింద కనుపూరు కాలువ డివిజన్‌కు రూ.20 కోట్లు మంజూరు చేశారు. దీని కింద పొదలకూరు, నెల్లూరు రూరల్, మనుబోలు, వెంకటాచలం మండలాలు ఉన్నాయి. ఈ కాలువ సాగునీరు నాలుగు మండలాల రైతులకు విడుదల చేయాల్సి ఉంటుంది. కాలువ కింద అధికారికంగా 30 వేల ఎకరాలు ఉంటే, అనధికారికంగా మరో 30 వేల ఎకరాలు విస్తరించి ఉంది. నీరు–చెట్టు నిధులతో 55.5 కి.మీ నిడివి కలిగిన కాలువ 0 కి.మీ నుంచి పూడికతీత పనులకు రూ.50 లక్షలు కేటాయించారు. మిగిలిన నిధులను కాలువ వెంబడి స్ట్రక్చర్ల(సూపర్ పాసేజ్‌లు, స్లూయిజ్‌లు తదితర పనులు) నిర్మాణం కింద అంచనాలు రూపొందించారు. కాలువ పూడిక పనులు నాలుగు మాసాల క్రితం చేపట్టాల్సి ఉండగా అధికారులు జాప్యం చేయడంతో రబీసీజన్‌లో రైతులకు సాగునీరు సక్రమంగా అందక పంటలు ఎండబెట్టుకోవాల్సి వచ్చింది. కాలువ లైనింగ్ పనులు జరుగుతున్న చోట పూడికతీత పనులు చేపట్టకుండా మిగిలిన ప్రాంతంలో పూడిక తీస్తామని అధికారులు వెల్లడించారు.

పూడిక తొలగింపులో గోల్‌మాల్



2018లో కనుపూరు కాలువ పూడిక తొలగింపు పనుల్లో గోల్‌మాల్ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యే కాకాణి చొరవ తీసుకోకుంటే పనులు తూతూ మంత్రంగా ముగిసేవి. కాకాణి పోరాటం వల్లే అప్పట్లో నీటిని విడుదల చేస్తే చివరి ఆయకట్టుకు చేరాయి.

– టి.పెంచలనాయుడు, రైతు, నేదురుమలి

నిధుల స్వాహాకు యత్నం



కాలువ పనుల్లో నిధులు స్వాహా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నం జరిగింది. అయితే అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యే కాకాణి పక్కా రికార్డులతో ధ్వజమెత్తడంతో విధిలేని పరిస్థితుల్లో పనులు చేశారు. రైతులను ఇబ్బంది పెట్టి నిధుల దోపిడీ చేయాలనుకున్నారు.

– పి.లచ్చారెడ్డి, రైతు, తాటిపర్తి

ఐదుగురి అరెస్ట్

పొదలకూరు: మండలంలోని విరువూరు రైసు మిల్లులో ఇటీవల లభ్యమైన మద్యం బాటిళ్ల కేసులో పొదలకూరు సెబ్ అధికారులు ఐదుగురు వ్యక్తులను ఆదివారం అరెస్ట్ చేశారు. సెబ్ సీఐ వెంకట్రావు కథనం మేరకు.. రైసుమిల్లులో లభ్యమైన మద్యం బాటిళ్లను తాటిపర్తి, సూరాయపాళెం మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసినట్లుగా తేలడంతో అక్కడ పనిచేసే సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లు విజయరామిరెడ్డి, వెంకటవినోద్‌కుమార్, అనిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణను అరెస్ట్ చేశారు.

16 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

పొదలకూరు : ఈనెల 16వ తేదీ నుంచి పొదలకూరులో జిల్లా స్థాయి ఫ్రెండ్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని ఆర్గనైజర్ ఎం.రవికుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ రుసుం రూ.1000 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతుల కింద రూ.20 వేలు, రూ.10 వేలు ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు 89859 96533, 62812 10044, 94919 17151 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

విడవలూరు: విడవలూరు గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు ఆదివారం ఆ పార్టీని వీడి పూండ్ల అచ్యుత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ మేరకు విడవలూరులో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ మండలాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. కష్టకాలంలో పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని వెల్లడించారు.

క్యూబాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

వెంకటాచలం : సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలంలోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 1,268 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా తొలిరోజు 387 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా నీట్ పరీక్ష

వెంకటాచలం : మండలంలోని సరస్వతీనగర్ వద్దనున్న అక్షర విద్యాలయంలో ఆదివారం నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 557 మందికి గానూ 535 మంది హాజరు కాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

అండగా ఉండే వారిని ఆదరించండి



చెల్లాయపాళెంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్న

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కరోనా లాంటి విపత్కర పరిస్థితులు, కష్టకాలంలో అండగా ఉన్నవారిని ఆదరించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని చెల్లాయపాళెం, పల్లెపాళెం, నాగాయగుంట గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెల్లాయపాళెం గ్రామ పంచాయతీ పరిధిలో డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా రూ.14.2 కోట్లు లబ్ధిదారులకు అందాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 1.12 లక్షల ఇళ్లు తిరగినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎంతో ఆదరణ చూపారని వివరించారు. తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించామని తెలిపారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎప్పుడైనా నియోజకవర్గంలో కనిపించారా అని విమర్శించారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్ అందకుండా చేసిన టీడీపీకి ఓటు వేయొద్దని సూచించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని జైలులో పెట్టిన కాంగ్రెస్‌లో షర్మిల చేరి అర్థరహితమైన విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేసుకునేందుకు ప్రజలు సిద్ధం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మంత్రి కాకాణిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

వెంకటాచలం : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సర్వేపల్లి, ఇస్కపాళెం, నిడిగుంటపాళెం గ్రామాల్లో మంత్రి కాకాణి ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు, యువకులు మంత్రి కాకాణికి పూలు, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. పలుచోట్ల గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ తరువాత రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. పార్టీల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి మేలు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఓటమిపాలైన సోమిరెడ్డి మంత్రిగా వెలగబెట్టినా సర్వేపల్లికి చేసింది శూన్యమేనని తెలియజేశారు. వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేసి రైతు రథం, నీరు–చెట్టు వంటి పథకాల పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. మిల్లర్ల వద్ద రూ.50 కోట్ల ముడుపులు తీసుకుని ధాన్యానికి మద్దతు ధర దక్కకుండా చేశారని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు అన్నిచర్యలు చేపట్టినట్లు వివరించారు. కరోనా కష్టకాలంలో రూ.3 కోట్ల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచానని, సోమిరెడ్డి కరోనాకు భయపడి పారిపోయినట్లు తెలియజేశారు. అన్నివిధాలా ప్రజలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పెళ్లూరు సుధాకర్‌రెడ్డి, కట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, ఇస్కపాళెం సర్పంచ్ అడపాల ఏడుకొండలు, ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత పైనం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి జగనన్నే రావాలి



పొదలకూరు : ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న పూజిత

పొదలకూరు : పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగనన్నే రావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత తెలిపారు. మండలంలోని సూరాయపాళెంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూరాయపాళెం గ్రామంలో తన తండ్రి అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు పూర్తి చేశారన్నారు. ముందుగా గ్రామ మాజీ సర్పంచ్ పులి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పూజిత వెంట సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ పేట వెంకయ్య, మాజీ సర్పంచ్ ములుముడి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ దుద్దుగుంట రమణారెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, కృష్ణ, డి.మురళీకృష్ణారెడ్డి, పీవీ వెంకట్రామిరెడ్డి, అంజయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంటపాళెం గ్రామంలో..

ముత్తుకూరు : మండలంలోని పంటపాళెం గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులను కలిసి అభివృద్ధికి ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బ్రహ్మానందం, ఎంపీటీసీ రావి విజయకుమార్‌రెడ్డి, నంగా చెంగారెడ్డి, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

కాకాణిని గెలిపించండి

మనుబోలు : గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలంటే కాకాణిని మరోసారి ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు తూర్పు సంఘం, సంజీవయ్య కాలనీల్లో వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చిన ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చే హామీలకు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, పార్దు, చల్లా నవకోటి, గిద్దంటి రమణయ్య, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, సూరపనేని కిశోర్‌నాయుడు, తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.

మొగళ్లూరు గ్రామంలో..

పొదలకూరు : మండలంలోని మొగళ్లూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మంత్రి కాకాణి గ్రామంలో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల లక్ష్మి, నాయకులు యనమల శ్రీనివాసులురెడ్డి, ఆకుల గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని గెలిపించండి

తోటపల్లిగూడూరు : సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కాకాణి మామయ్య కాకల మధురెడ్డి ప్రజలను అభ్యర్థించారు. స్థానిక నేత ఈదూరు రామాచార్యులు ఆధ్వర్యంలో కాకాణి అల్లుడు ప్రశాంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం తోటపల్లి పంచాయతీ డక్కులవారిపాళెంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మధురెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన కాకాణికి హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంబేటి వీరరాఘవులు, దారా హరికృష్ణ, రాజేష్, స్వాతి, మేడగిరి రాజా, తాడి రాజేశ్వరి, రాయపు మణి, ఎంబేటి ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

మల్లికార్జునపురంలో..

మండలంలోని మల్లికార్జునపురంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, పార్టీ నాయకులు బల్లి చంద్రశేఖర్, ఎల్లసిరి సుబ్బరామయ్య, గోడా మహేష్, తాంద్ర శీనయ్య, ఈదూరు ఏడుకొండలు, ఆడపూడి రమణయ్య, ఆవుల మహేష్, మల్లిక శైలజ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ఎమ్మెల్యే ప్రచారం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : పట్టణంలోని ఖాజానగర్‌లో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం, మైనారిటీ నాయకుల కుటుంబాలను కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, విజయసాయి రెడ్డిని గెలిపించాలని కోరారు.



తోటపల్లిగూడూరు : దక్కులవారిపాళెంలో..



ముత్తుకూరు : పంటపాళెం గ్రామంలో..



పొదలకూరు : మొగళ్లూరు గ్రామంలో..



కొడవలూరు : నార్తురాజుపాళెంలో..



మనుబోలు: ప్రచారం చేస్తున్న నాయకులు



బుచ్చిరెడ్డిపాళెంలో ఓటర్లతో మాట్లాడుతున్న కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

ఆశీర్వదించండి

కొడవలూరు : వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డిలను ఆశీర్వదించాలని ఎంపీపీ గాలి జ్యోతి కోరారు. మండలంలోని నార్తురాజుపాళెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు మోసాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోసింరెడ్డి అనీల్‌కుమార్‌రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఈవీ నారపరెడ్డి, ప్రసన్నకుమార్, జి.సునీల్‌కుమార్, పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.